# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 106 | శుక్రవారం 19, డిసెంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు



**పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్**
**కోర్టుకు బాంబ్ స్క్వాడ్ తరలింపు**
**కీలక ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు ప్లాన్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టును లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తి పంపిన బాంబు బెదిరింపు మెయిల్ తీవ్ర కలకలం రేపింది. మధ్యాహ్నం 2 గంటలకు కోర్టు ప్రాంగణంలో బాంబు పేలుతుందంటూ మెయిల్‌లో ..మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

**ముగ్గురు మావోయిస్టులు మృతి**
**వివరాలు వెల్లడించిన**
**సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్**

**ఛత్తీస్‌గఢ్, (ప్రజాస్వరం):**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతంలో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ..మిగతా 2లో



## ఇండిగో సంక్షోభం సమసిపోయింది

**చాలా పెద్ద సవాలు నుంచి బయటపడ్డాం**
**ఇండిగో ఉద్యోగులు సహకారం మరువలేనిది**
**మాకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు**
**విమానయాన సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్**


02

## ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై రగడ

**లోక్ సభలో తీవ్రమైన గందరగోళం**
**సంక్షేమ పథకాన్ని రద్దు చేయడం**
**సరికాదన్న విపక్ష ఎంపీలు**
**విపక్ష సభ్యుల ఆందోళన నడుమే**
**ఓటింగ్‌కు నిర్వహించిన స్పీకర్**
**'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను**
**చించేసిన సభ్యులు**
**చివరకు గందరగోళం**
**నడుమే బిల్లుకు ఆమోదం**


02

## తెలంగాణ గ్రూప్3 ఫలితాలు వెల్లడి...

**తెలంగాణలో గ్రూప్ 3**
**ప్రొవిజనల్ ఎంపిక జాబితా విడుదల**
**1,388 పోస్టులకు గాను**
**1370 మంది అభ్యర్థుల ఎంపిక**
**అధికారిక వెబ్‌సైట్‌లో**
**అందుబాటులో ఉన్న ఫలితాలు**
**కోర్టు తీర్పునకు లోబడి**
**జాబితా ఉంటుందన్న టీజీపీఎస్సీ**



02



## రేవంత్‌కు మైండ్ బ్లాక్

**మరో ఆరు నెలల్లోనో,**
**ఏడాదిలోనో ఎన్నికలు రావొచ్చు**
**పంచాయతీ ఎన్నికల్లో**
**కాంగ్రెస్‌కు దిమ్మ తిరిగే ఫలితాలు**
**ఓటమి భయంతోనే డబ్బు**
**సంచులు, ప్రలోభాలు**
**మాజీ మంత్రి**
**హరీశ్ రావు ఆగ్రహం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దిమ్మ తిరిగేలా తెలంగాణ పల్లె ప్రజలు తీర్పును ఇచ్చారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం అన్నారు. మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను సత్కరించి, ..మిగతా 3లో

## పీకల్లోతు నష్టాల్లో డిస్కమ్‌లు

**నష్టాల్లో విద్యుత్ సంస్థలు**
**వేల కోట్ల అప్పుల భారంలో**
**విద్యుత్ సంస్థలు**
**స్పీకర్ నిర్ణయం దురదృష్టకరం**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ విద్యుత్ రంగం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ..మిగతా 3లో





# 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు రిపీట్

**కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..**
**ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది**
**కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్**
**ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ**
**పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి**
**రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత**
**కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు**
**2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతాయని వ్యాఖ్య**
**బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3`శాతం కూడా సీట్లు దక్కలేదు**
**ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి**
**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామ పంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.

కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు ..మిగతా 2లో

## కడియం శ్రీహరి చరిత్రహీనుడు.. రాజీనామా చేయాలి

తాను బీఆర్ఎస్
సభ్యత్వాన్ని రద్దు
చేసుకోలేదన్న కడియం
బీఆర్ఎస్‌లోనే
ఉన్నానని చెప్పుకోవడం
సిగ్గుచేటన్న రాజయ్య
ప్రతి వీధిలో శ్రీహరి
దిష్టిబొమ్మలు
వేలాడదీస్తామని హెచ్చరిక


03

## ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

**వారం రోజులపాటు**
**ప్రశ్నించిన అధికారులు**
**ఎవరి ఆదేశాల మేరకు**
**ఫోన్లు ట్యాప్ చేశారని ఆరా**
**అయినా నోరు తెరవని**
**ఎస్ఐబీ మాజీ చీఫ్**
**అదే విషయాన్ని 'సుప్రీం'కు**
**నివేదించనున్న సిట్**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గురువారంతో ముగిసింది. ఈసారి వారం రోజులపాటు ప్రభాకర్ రావును ప్రశ్నించినా కేసుకు సంబంధించి ఎలాంటి కీలక వివరాలు వెల్లడించలేదని సమాచారం. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు తెలియ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. క్రితంసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ..మిగతా 3లో

## జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి..

**భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి**
**సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం**
**ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం**
**యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్**

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్18(ప్రజాస్వరం):**

జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా ..మిగతా 2లో





## జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి..

**మొదటిపేజీ తరువాయి**

గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గలీజుగా రాజకీయం**

ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిప్పులు..**

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

**రైతుబంధు రాక అల్లాడుతున్నరు..**

తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

**మొదటిపేజీ తరువాయి**

పేర్కొనడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి నాంపల్లి కోర్టుకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం సంభవించే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌ను కోర్టుకు తరలించారు. కోర్టు భవనం లోపలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు. భద్రతా చర్యల్లో భాగంగా కోర్టులో ఉన్న న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది, కేసుల నిమిత్తం వచ్చిన ప్రజలను బయటకు తరలించారు. కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేసి, ఎలాంటి అనుమానాస్పద ఘటన జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఈ అకస్మాత్తు పరిణామంతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. బాంబ్ స్క్వాడ్ బృందాలు ప్రతి మూలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానాస్పద వస్తువుల కోసం తనిఖీలు కొనసాగిస్తున్నాయి. అదే సమయంలో మెయిల్ పంపిన వ్యక్తి ఎవరు, ఎక్కడి నుంచి ఈ మెయిల్ పంపించారన్న అంశాలపై పోలీసులు సైబర్ నిపుణుల సహకారంతో దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని భద్రతా చర్యలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు. పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఇదిలా ఉండగా, ఇటీవల శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాంపల్లి కోర్టుకు వచ్చిన బెదిరింపును పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. ఒకే తరహాలో కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఇలాంటి బెదిరింపుల వెనుక ఎవరు ఉన్నారు, ఏ ఉద్దేశంతో ఇవి జరుగుతున్నాయన్న అంశాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు.

న్యాయస్థానాలు, విమానాశ్రయాలు వంటి అత్యంత కీలకమైన ప్రాంతాలు లక్ష్యంగా మారడం భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. ఇలాంటి బెదిరింపులకు చెక్ పెట్టేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పోలీసులు వెల్లడించారు.



# 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు రిపీట్

**మొదటిపేజీ తరువాయి**

చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.



## తెలంగాణ గ్రూప్3 ఫలితాలు వెల్లడి...

- **తెలంగాణలో గ్రూప్ 3 ప్రొవిజనల్ ఎంపిక జాబితా విడుదల**
- **1,388 పోస్టులకు గాను 1370 మంది అభ్యర్థుల ఎంపిక**
- **అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫలితాలు**
- **కోర్టు తీర్పునకు లోబడి జాబితా ఉంటుందన్న టీజీపీఎస్సీ**




**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) శుభవార్త చెప్పింది. గ్రూప్3 సర్వీసులకు సంబంధించి ప్రొవిజనల్ ఎంపిక జాబితాను గురువారం విడుదల చేసింది. మొత్తం 1,388 పోస్టులకు గాను 1,370 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ప్రకటించింది.

2022లో 1388 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ గ్రూప్3 నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పోస్టులకు రాతపరీక్షలు నిర్వహించారు. అయితే గ్రూప్1, 2 వివాదాలు, పలు కోర్టు కేసుల కారణంగా ఫలితాల వెల్లడిలో జాప్యం జరిగింది. తాజాగా, ఈ ఏడాది మార్చి 14న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (GRL) ఆధారంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు కమిషన్ తెలిపింది.

ఎంపికైన వారి హాల్ టికెట్ నంబర్లను అధికారిక వెబ్‌సైట్ https://www.tgpsc.gov.in లో అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ వివరాలను చూసుకోవచ్చని టీజీపీఎస్సీ సూచించింది. అయితే, ప్రస్తుతం విడుదల చేసిన ఈ జాబితా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్ల తుది తీర్పునకు లోబడి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. అభ్యర్థులు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే, వారి ఎంపికను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం కమిషన్‌కు ఉంటుందని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ ప్రియాంక ఆలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఇండిగో సంక్షోభం సమసిపోయింది

- **చాలా పెద్ద సవాలు నుంచి బయటపడ్డాం**
- **ఇండిగో ఉద్యోగులు సహకారం మరువలేనిది**
- **మాకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు**
- **విమానయాన సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్**



**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**

ఇండిగో సంక్షోభం సమయంలో తమకు అండగా నిలిచిన సిబ్బందికి ఆ విమానయాన సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ ధన్యవాదాలు తెలిపారు. ఇండిగో ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించామని వెల్లడించారు.

'చాలా పెద్ద సవాలు నుంచి బయటపడ్డాం. ఇండిగో ఉద్యోగులు, మేము ఒకరికొకరం మద్దతుగా నిలిచి ఈ తుపాన్‌ను ఎదుర్కొన్నాం. బలంగా నిలబడ్డాం. మాకు మద్దతుగా నిలిచిన పైలట్లు, క్యాబిన్, ఎయిర్‌పోర్టు సిబ్బంది, కస్టమర్ సర్వీస్.. ఇలా అన్ని విభాగాలకు ధన్యవాదాలు. ఇండిగోకు అండగా నిలిచారు' అని రాసుకొచ్చారు. విమానాల రద్దుకు ఇదీ కారణం అని చెప్పలేమని, అనేక అంశాలు ప్రభావితం చేశాయన్నారు. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలని, వారు బాధ్యతలపై దృష్టిపెట్టాలని కోరారు. సంక్షోభానికి సంబంధించి వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలని అభ్యర్థించారు. అంతరాయాల సమయంలో ఉద్యోగులు ఎదుర్కొన్న సవాళ్లు, ఇబ్బందుల గురించి తెలుసుకునేందుకు సీఈవోతో సహా నాయకత్వ బృందం పనిచేస్తోందని తెలిపారు.

**10 గంటల ముందే ప్రయాణికుల జాబితాలు**

'ఇండిగో ఇప్పుడు దాదాపు 65వేల మంది ఉద్యోగులను కలిగిఉంది. ఇప్పటివరకు 850 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తోంది. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో.. ఆ విధంగానే భారత్‌లో సేవలందిస్తున్నాం' అని అన్నారు. ఇక, డిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దయ్యాయి. అనేకరోజుల పాటు ఇది కొనసాగింది. ఈక్రమంలో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

**మొదటిపేజీ తరువాయి**



తీవ్ర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు పోలీసులు ధ్రువీకరించారు. మృతులను మద్వి జోగ, సోది బండి, నుప్పో భజ్జీగా గుర్తించారు. ఈ విషయాన్ని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ అధికారికంగా వెల్లడించారు. గొల్లపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు కొనసాగుతున్నాయనే నిఘా సమాచారం అందడంతో, జిల్లా రిజర్వ్ గార్డు (డీఆర్‌జీ) బలగాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

అటవీతో పాటు పర్వత ప్రాంతంగా ఉన్న గొల్లపల్లి పరిసరాలను భద్రతా బలగాలు వ్యూహాత్మకంగా చుట్టుముట్టి గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సమయంలో మావోయిస్టులు బలగాలపై కాల్పులు జరపడంతో, బలగాలు ప్రతిగా కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. కొంతసేపు తీవ్రంగా సాగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.

ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మావోయిస్టులకు సంబంధించిన ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎదురుకాల్పులు ఇంకా పూర్తిగా ముగియలేదని, ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు మావోయిస్టులు గాయపడిన అవకాశం ఉందని భద్రతా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న సుక్మా, బీజాపూర్, దంతేవాడ జిల్లాల్లో ఇటీవల భద్రతా బలగాలు గట్టి ఆపరేషన్లు చేపడుతున్నాయి. మావోయిస్టుల కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌తో ఆ ప్రాంతంలో మావోయిస్టు నెట్‌వర్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది

- **గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు చర్యలు**
- **నేషనల్ హెరల్డ్ పేపర్ కేసు విషయంలో అదే జరిగింది**
- **ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్**

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**

గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. కావాలనే ఉపాధి హామీ పథకానికి ఉన్న గాంధీ పేరుని సైతం తొలిగిస్తుందన్నారు. నేషనల్ హెరల్డ్ పేపర్ గురించి బీజేపీకి ఏమి తెలియదన్నారు. తమ మార్గమే అహింస మార్గం అంటూ వివరించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాహుల్, సోనియా గాంధీపై బీజేపీ అక్రమ కేసులు పెడుతుందన్నారు. ఢిల్లీ కోర్టులో ఈడీ వేసిన ఛార్జ్‌షీట్‌ని కొట్టివేశారన్నారు. స్వతంత్రం నుండి ఉన్న పేపర్ నేషనల్ హెరల్డ్ అని వివరించారు. దేశ కోసం ఆస్తులు త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని వెల్లడించారు. అలాంటి కుటుంబంపై కావాలనే బీజేపీ వేధింపులకు గురి చేస్తుందన్నారు.

## ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై రగడ

- **లోక్ సభలో తీవ్రమైన గందరగోళం**
- **సంక్షేమ పథకాన్ని రద్దు చేయడం సరికాదన్న విపక్ష ఎంపీలు**
- **విపక్ష సభ్యుల ఆందోళన నడుమే ఓటింగ్‌కు నిర్వహించిన స్పీకర్**
- **'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించేసిన సభ్యులు**
- **చివరకు గందరగోళం నడుమే బిల్లుకు ఆమోదం**

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా)ను రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశాయి. ఎంజీనరేగా వంటి కీలక సంక్షేమ పథకాన్ని రద్దు చేయడం పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.విపక్ష సభ్యుల ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్‌కు వెళ్లగా, ప్రభుత్వానికి అనుకూలంగా మెజారిటీ లభించడంతో బిల్లుకు ఆమోదం లభించింది. అయితే ఈ సమయంలో పలువురు విపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేయడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో లోక్‌సభను శుక్రవారానికి వాయిదా వేశారు.ఇదే బిల్లుపై జరిగిన చర్చలో విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఘాటుగా స్పందించారు. మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్న విమర్శలను ఆయన ఖండించారు. 'గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగానే ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నీరుగార్చింది. కానీ మేము పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా గాంధీజీ కలలను సాకారం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. అలాగే గత కాంగ్రెస్ పాలనపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ''మొదట ఈ ఉపాధి హామీ పథకానికి 'ఎన్ఆర్ఈజీఏ' అనే పేరు మాత్రమే ఉండేది. అయితే 2009 లోక్‌సభ ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరును చేర్చింది. అంతేకాదు, వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటు చేసుకున్నాయి. కూలీలపై అధిక వ్యయం చేసి, మౌలిక వసతుల కోసం అవసరమైన మెటీరియల్ కొనుగోలుకు తక్కువ మొత్తమే వెచ్చించారు' అని చౌహాన్ ఆరోపించారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ, గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలకు గాంధీ-నెహ్రూ కుటుంబ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కల్పించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామాల్లో సుస్థిర ఆస్తుల సృష్టి, సహజ వనరుల ఉత్పాదకత పెంపు వంటి లక్ష్యాలతో దాదాపు రెండు దశాబ్దాల కిందట, 2005లో యూపీఏ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని తీసుకొచ్చింది. అనంతరం 2009లో దీనికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. ఈ పథకం దేశవ్యాప్తంగా కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధికి భరోసాగా నిలిచింది. అయితే ఇప్పుడు ఎంజీనరేగా స్థానంలో కొత్త బిల్లును తీసుకురావడం ద్వారా గ్రామీణ ఉపాధి విధానంలో మౌలిక మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుండగా, ఇది పేదల హక్కులపై దాడిగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. ఈ అంశంపై రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా రాజకీయంగా మరింత చర్చ, నిరసనలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పీకల్లోతు నష్టాల్లో డిస్కమ్‌లు

**మొదటిపేజీ తరువాయి**

గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థలు అప్పుల బాటలో నడుస్తూ నష్టాల ఊబిలో కూరుకుపోయాయని విమర్శించారు. వేల కోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక విద్యుత్ సంస్థలు నడ్డి విరుగుతోందని, ఎప్పుడు కూలిపోతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు.

విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని గుర్తుచేసిన కిషన్ రెడ్డి.. అందులోనే రూ.30 వేల కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని ప్రభుత్వం స్వయంగా అంగీకరించిందన్నారు. అంతేకాదు, తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కాలరీస్ కంపెనీకి సుమారు రూ.47 వేల కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. రోజురోజుకూ విద్యుత్ డిమాండ్ పెరుగుతుంటే, మరోవైపు విద్యుత్ సంస్థల అప్పుల భారం కూడా పెరుగుతూనే ఉందని వ్యాఖ్యానించారు. ఒకపూట వర్షాలు, గాలులు వస్తే హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతున్న పరిస్థితి ఉందని విమర్శించారు. పరిశ్రమలు, కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్న ప్రభుత్వం ముందుగా విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సరిపడా విద్యుత్ లేకపోతే కంపెనీలు రాష్ట్రానికి రావని స్పష్టం చేశారు. పాత బకాయిల చెల్లింపుపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక రూపొందించకపోవడం దురదృష్టకరమన్నారు. నిధులు లేక 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.

తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలంటే విద్యుత్ అత్యంత కీలకమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త డిస్కంల ఏర్పాటు వంటి అంశాలకన్నా విద్యుత్ ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు. మనిషి మనుగడకు, వ్యవస్థ మనుగడకు విద్యుత్ ప్రాణాధారమని, ఇది ఇప్పుడు ఒక ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని, ప్రస్తుతం దేశంలో సుమారు 74 శాతం విద్యుత్ ఉత్పత్తి థర్మల్ పవర్‌పైనే ఆధారపడి ఉందని వివరించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు సాధారణమై ఉండేవని గుర్తుచేశారు. మోదీ ప్రధానమంత్రి కాకముందు విద్యుత్ సమస్యలపై ప్రజలు ఆందోళనలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 24/7 విద్యుత్ సరఫరా సాధ్యమైందని తెలిపారు. వన్ నేషన్ - వన్ గ్రిడ్ విధానంతో దేశవ్యాప్తంగా విద్యుత్ అనుసంధానం బలోపేతమైందన్నారు. తెలంగాణలో విద్యుత్ కేబుల్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను అందించిందని చెప్పారు. కేంద్రం తెలంగాణకు విద్యుత్ రంగంలో అనేక రకాలుగా సహకారం అందించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అయితే సింగరేణి సంస్థ డీఎమ్ఎఫ్ నిధుల కింద చెల్లింపులు చేయలేని స్థితిలోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా ఎమ్మెల్యేల అనర్హత అంశంపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నిర్ణయం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పార్టీలు మారిన విషయాన్ని ఎమ్మెల్యేలు స్వయంగా ప్రకటించారని, పత్రికలు కూడా ప్రచురించాయని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వారు ప్రచారం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రాజ్యాంగం అంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గౌరవం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు మంత్రి పదవులు ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే బాటలో నడుస్తోందని ఆరోపించారు. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గతంతో పోలిస్తే బీజేపీ బలం గణనీయంగా పెరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.



# రేవంత్‌కు మైండ్ బ్లాక్

**మొదటిపేజీ తరువాయి**

అభినందించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఇది మామూలు విజయం కాదని, ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్‌లు 80 నుంచి 90 శాతం గెలుస్తారని.. కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచులను గెలిచిందని.. అంటే ఇది దేనికి సంకేతం? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకవైపు రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగిండని.. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ జిల్లా జిల్లాలు తిరిగినా కూడా జనం బండకేసి కొట్టారన్నారు. గుద్దుడు గుద్దుతే 4వేల సర్పంచులను బీఆర్ఎస్ గెలిచిందన్నారు.

**జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోను**
**రేవంత్‌కు మైండ్ బ్లాక్..**

సింబల్ లేని సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గూబ గుయ్యిమనిపిచ్చిండ్రని, రేపు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌కు మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడని.. 90 శాతం గెలవాల్సిన అధికార పార్టీ 50శాతం లోపే పరిమితమైందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అని మోసం చేసిండని, రైతుబంధు అని మోసం, రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు, రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినవని.. దళిత బంధు బంద్ అయ్యిందని.. కేసీఆర్ కిట్టు బంద్ అయ్యిందన్నారు. చెరువుల్లో చాపలు వేస్తలేరని, గొర్రెల పంపిణీ పథకం బంద్ అయ్యిందన్నారు. ఆడోళ్ళకి ఫ్రీ బస్ అని మొగవాళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నాడు రేవంత్ రెడ్డి అని.. కేసీఆర్ ఉన్నప్పుడు వడ్లమ్మడానికి ఎప్పుడైనా తిప్పలు అయిందా? యూరియా కావాలంటే తిప్పలు అయినాయా ? అన్న హరీశ్‌రావు.. మళ్లీ కేసీఆర్ సార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గెలుపు అనేది మన బాధ్యతను పెంచుతుందని.. ఊర్లో ఉండి కష్టపడి పని చేసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, బాధ్యతను నిలబెట్టుకోవాలని కొత్ సర్పంచులకు పిలుపునిచ్చారు.

**శిక్షణ కార్యక్రమం పెట్టుకుందాం..**

సర్పంచుల అధికారాలపై శిక్షణా కార్యక్రమం పెట్టుకుందామని, ఓడిన వాళ్లు నిరాశ చెందొద్దని, భవిష్యత్తు ఉంటుందన్నారు. గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలని, రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు పోలింగ్ బూత్ దగ్గర కూర్చొని వంగి వంగి దండాలు పెట్టి ఓట్లు అడిగిండ్రని, యూరియా దొరికనప్పుడు ఎందుకు కుర్చీ వేసుకుని కూర్చోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ ప్రశ్నించారు. పగలు రాత్రి రైతులు లైన్లో నిల్చొని యూరియా కోసం తిప్పలు పడ్డప్పుడు.. గురుకులాల్లో పురుగులన్నం మాకొద్దని రోడ్లపై ధర్నా చేసినప్పుడు.. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొననప్పుడు కుర్చీ వేసుకొని కూసోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ హరీశ్‌రావు నిలదీశారు. అక్క చెల్లెలకు మహాలక్ష్మి కింద రూ.60వేలు రేవంత్ బాకీపడ్డాడని.. సీఎం ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చొని వసూలు చేయాల్సింది పోయి కుర్చీలు వేసుకొని కూర్చుని ఓట్లు అడుగుతారా? అంటూ విమర్శించారు.

**తెలివైనోళ్లు కాబట్టే..**
**కాంగ్రెస్‌ను బండకేసి కొట్టారు..**

ప్రజలు తెలివైనోళ్లని..అందుకే కాంగ్రెస్‌ను బండకేసి కొట్టి..బీఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ షోకుల కోసం రూ.5కోట్లతో గ్రౌండ్ కట్టించుకోవడం కాదు.. మెస్సీతో ఫుట్‌బాల్ ఆడడానికి రూ.100 కోట్లు ఖర్చు చేసినవ్ అంటూ విమర్శించారు. అందాల పోటీ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేశావంటూ మండిపడ్డారు. నువ్వు నీ మనుమడు క్రికెట్ ఆడడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? అంటూ నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, మెదక్ గణపురానికి, పాపన్నపేటకి నీళ్లు ఇస్తారా? లేదా చెప్పడం లేదని, కేసీఆర్ ఉన్నప్పుడు మెదక్ జిల్లాలోని అన్ని మండలాలకు నీళ్లు వచ్చాయా లేదా? అన్నారు. గణపురం ఆనకట్టను బీఆర్ఎస్సే ఆధునికీకరించిందని, బావుల దగ్గర రాత్రిపూట కరెంటు ఉండడం లేదని..మళ్లీ పాత కాంగ్రెస్ రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం..**

రైతుల పక్షాన నిలబడుదామని, ఆరు గ్యారంటీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని.. మన సర్పంచ్లను వార్డు మెంబర్లను ఎవరైనా ఇబ్బంది పెట్టితే నాకు ఒక మెసేజ్ పెట్టాలని.. తాను డైరెక్ట్ మీకు అండగా ఉంటానన్నారు. సర్పంచుల జోలి కొస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని, మిమ్మల్ని తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి.. రెండేళ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే వడ్డీతో సహా చెల్లిద్దామన్నారు. పదేండ్లు రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశామని, ఈ సారి మన ప్రభుత్వం వచ్చినంక అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. మన జోలికి వచ్చినోళ్ల పని పట్టడానికి కూడా పని చేస్తామన్నారు. అధికారులు న్యాయంగా, ధర్మంగా చేయాలని.. ఏకపక్షంగా పనిచేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మీ పని పడతామంటూ హెచ్చరించారు.






# భద్రాచలం - చర్ల రోడ్డు వైన్ షాపులు ఎదురుగా మద్యం మత్తులో ఘర్షణ

- **ఘర్షణలో మృతి చెందిన సజ్జ రవి**
- **హంతకులకు ఉరిశిక్ష విధించాలి–సజ్జ రవి కుటుంబ సభ్యులు డిమాండ్**

**బూర్గంపహాడ్,డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

భద్రాచలం-చర్ల రోడ్డు వైన్ షాపులు ఎదురుగా మద్యం మత్తులో ఘర్షణ చోటు చేసుకుంది ఈ ఘర్షణలో రవి అనే వ్యక్తి పై కొందరు యువకులు మారనాయుధాలతో దాడి చేశారు దాడిలో రవి తీవ్రంగా గాయపడగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆయనను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు తీవ్రంగా గాయపడిన రవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏరియా ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు.

**హంతకులకు ఉరిశిక్ష విధించాలి**
**సజ్జ రవి కుటుంబ సభ్యులు డిమాండ్**

గురువారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ ప్రధాన రహదారిపై మృతుడు సజ్జ రవి కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు పాల్వంచకు చెందిన సజ్జ రవిని మద్యం దుకాణం ఎదుట దారుణంగా హత్య చేసిన యువకులను కఠినంగా శిక్షించాలని ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడిన కుటుంబ సభ్యులు నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు బ్రిడ్జి సెంటర్ ప్రధాన రహదారి వద్దకు చేరుకున్న ఎ యస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ (ఐపీఎస్) వారితో మాట్లాడుతూ నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను సజ్జ రవి బంధువులు విరమించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కుటుంబ సభ్యులు కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిందితులను వదిలిపెట్టబోమని వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. సజ్జ రవి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు భద్రాద్రి పట్టణంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని సహించేది లేదని స్పష్టం చేశారు.



# ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

**మొదటిపేజీ తరువాయి**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై సిట్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు కేసులు నమోదు చేసిన సిట్ జరిపిన విచారణలో ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టుగా నిర్ధారణ అయ్యింది. ఎలాగైనా సరే మూడోసారి విజయం సాధించాలని అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దలు కొందరు ప్రతిపక్ష పార్టీల్లోని కీలక నేతలతోపాటు ఆయా పార్టీలకు ఆర్థికంగా వెన్ను దన్నుగా ఉన్న పారిశ్రామిక వేత్తలు, బడా వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేయించినట్టుగా బయట పడింది. దీంట్లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కీలకంగా వ్యవహరించినట్టుగా వెల్లడైంది. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని మరీ ప్రణీత్ రావు ఎస్ఐబీ కార్యాలయంలోనే రెండు గదుల నుంచి ఈ వ్యవహారాన్ని నడిపించినట్టుగా తేలింది. అదే సమయంలో బీఆర్ఎస్‌లోని కీలక నేతలు పోటీ చేసిన అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రత్యేకంగా వార్ రూంలో ఏర్పాటు చేసి పలువురి ఫోన్లను ట్యాప్ చేసినట్టుగా తెలిసింది. దీంట్లో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుతో పాటు ఓ ఛానల్ ఎండీ శ్రవణ్ రావు కీలకపాత్ర పోషించినట్టుగా వెల్లడైంది. ఈ క్రమంలో సిట్ అధికారులు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను అరెస్ట్ చేశారు. అయితే, కేసులు నమోదు కాగానే అప్పట్లో ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ రావు అమెరికా పారిపోయారు. అయితే, ప్రభాకర్ రావు పాస్ పోర్టును రద్దు చేయించడంతోపాటు అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించడంతో ఆయన స్వదేశానికి వచ్చారు. ఇక్కడికి రావడానికి ముందు బెయిల్ మంజూరు చేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీం కోర్టు ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించింది. అదే సమయంలో విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. అయితే, పలుమార్లు నోటీసులు ఇచ్చి పిలిపించి ప్రశ్నించినా ప్రభాకర్ రావు కేసుకు సంబంధించి కీలక వివరాలు వెల్లడించలేదు. అదే విసయాన్ని సుప్రీం కోర్టుకు తెలిపిన సిట్ అధికారులు ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణకు అనుమతించాలంటూ సుప్రీం కోర్టులో కొన్నిరోజుల క్రితం పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు వారం రోజులపాటు ప్రభాకర్ రావును కస్టోడియలో విచారణకు అనుమతించింది.

ఈసారి కూడా...

ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ప్రభాకర్ రావును వారం రోజులపాటు తమ అదుపులోనే ఉంచుకుని ప్రశ్నించారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లు ట్యాప్ చేశారు? వచ్చిన ఆదేశాలు మౌఖికంగా వచ్చాయా? లిఖితపూర్వకంగా వచ్చాయా? అని అడిగారు. అయితే, ఈ ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని తెలిసింది. ఏం చేసినా తాను నిబంధనల ప్రకారమే చేశానని అన్నట్టుగా సమాచారం. పై అధికారుల అనుమతితోనే ఫోన్లను ట్యాప్ చేశానని చెప్పినట్టుగా తెలిసింది. మావోయిస్టులు, విద్రోహశక్తులుగా అనుమానాలు ఉన్నవారి ఫోన్లను ట్యాప్ చేయాలన్న నిబంధన ఉండగా రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, పారిశ్రామిక వేత్తల నెంబర్లు ఎందుకు ట్యాప్ చేశారు? అసలు ఆ నెంబర్లు మీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నిస్తే పై అధికారుల ఆదేశాల మేరకే పనిచేశానని చెప్పినట్టుగా తెలిసింది. రివ్యూ కమిటీ అనుమతితోనే ఆయా నెంబర్లను ట్యాప్ చేశామని అన్నట్టుగా సమాచారం. తాను తప్పుడు ఫోన్ నెంబర్లు ఇచ్చినట్టయితే ఆ విషయాన్ని రివ్యూ కమిటీ గుర్తించాలి కదా? అని ఎదురు ప్రశ్న వేసినట్టుగా తెలిసింది. ఇక, హార్డ్ డిస్కులను ధ్వంసం చేయడంపై అడిగిన ప్రశ్నలకు నిబంధనల ప్రకారమే ఆ పని జరిగింది అని అన్నట్టుగా తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ సమయంలో ఉపయోగించిన ఈ మెయిల్ అకౌంట్లు, క్లౌడ్‌లోని సమాచారాన్ని ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించగా తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే డిలీట్ చేశానని చెప్పినట్టుగా సమాచారం. ట్యాపింగ్ సమయంలో ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, ఇతర డివైజ్ లను అమెరికాలో మరిచిపోయి వచ్చానని అన్నట్టుగా తెలిసింది. వారం రోజులపాటు ఇంటికి పంపించకుండా సిట్ కార్యాలయంలోనే నిర్బంధంలో ఉంచి ప్రశ్నించినా ప్రభాకర్ రావు కేసులో అసలు సూత్రధారులు ఎవరు? అన్నదానిపై పెదవి విప్పలేదని తెలిసింది. కస్టడీ గడువు ముగిసిన నేపథ్యంలో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు నివేదిక రూపంలో తెలియ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇక, దాంతోపాటు అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు ప్రభాకర్ రావుకు కల్పించిన మధ్యంతర రక్షణ తొలగిపోయేలా చూడాలని కూడా సిట్ అధికారులు భావిస్తున్నట్టుగా తెలిసింది. ఈ మేరకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. మధ్యంతర రక్షణ తొలగిపోతే ఇప్పటివరకు కేసు దర్యాప్తులో దొరికిన ఆధారాలు, ట్యాపింగ్ బాధితుల నుంచి సేకరించిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్ రావును అరెస్ట్ చేయాలని సిట్ అధికారులు భావిస్తున్నట్టుగా సమాచారం.

# కడియం శ్రీహరి చరిత్రహీనుడు.. రాజీనామా చేయాలి

- **తాను బీఆర్ఎస్ సభ్యత్వాన్ని రద్దు చేసుకోలేదన్న కడియం**
- **బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పకోవడం సిగ్గుచేటన్న రాజయ్య**
- **ప్రతి వీధిలో శ్రీహరి దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరిక**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు కడియం చరిత్రహీనుడిలా వివరణ ఇచ్చారని మండిపడ్డారు. ఈరోజు వరంగల్‌లో మీడియాతో మాట్లాడిన రాజయ్య... కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని చెప్పి, ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. ఏమాత్రం నైతిక విలువలున్నా కడియం శ్రీహరి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. బీఆర్ఎస్ పార్టీకి చేసిన ద్రోహానికి ముందుగా క్షమాపణ చెప్పాలి" అని రాజయ్య డిమాండ్ చేశారు. రాజీనామా చేయని పక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతి వీధిలో ఆయన దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, స్పీకర్ నోటీసులపై కడియం శ్రీహరి బుధవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను కాంగ్రెస్‌లో చేరలేదని, బీఆర్ఎస్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసుకోలేదని తన వివరణలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని, కేవలం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కడియం వివరణపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోదీ కుట్ర

- స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే
- కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ డిసెంబర్ 18 (ప్రజా స్వరం) :**

పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు. స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమేనని విమర్శించారు. పార్టీ పిలుపు మేరకు బుధవారం మెదక్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటున్నదని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీజీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని




ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబి జి రాంజీ) గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజు కూలిని 307 నుంచి 600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, లింగం, సరాఫ్ యాదగిరి, ప్రభాకర్, నాగరాజు హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్, బెండేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఉపసర్పంచ్.. నేడు సర్పంచ్

- ప్రవంతిరాజేందర్ గుప్తా



**రామాయంపేట. 18.(ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సర్పంచ్గా కొత్త ప్రవంతి రాజేందర్ గుప్తా విజయం సాధించారు. గత ఐదేళ్లు ఉప సర్పంచ్గా సేవలందించిన ఆమె ఈసారి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రవంతి.. 61 ఓట్లు స్వల్ప మెజార్టీతో విజయాన్ని అందుకున్నారు. గత అనుభవంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని నూతన సర్పంచ్ కొత్త ప్రవంతి రాజేందర్ గుప్తా అన్నారు.

## ఉపాధి హామీకి పేరు మార్చడం ఎందుకు?

- ఏఎంసీ వైస్ చైర్మన్ స్వామి



**దౌల్తాబాద్ డిసెంబర్ 19(ప్రజాస్వరం ):**

ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అత్యంత దారుణమని దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రామీణ్ వీబీ జీరామ్‌జీ బిల్లు2025తో రాష్ట్రాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతుందని మల్లు ఆందోళన వ్యక్తం చేశారు.నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాలకు షరతులు విధించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ కొత్త బిల్లు ద్వారా ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉపాధి పథకానికి ఇచ్చే నిధులను కేంద్రం భారీగా తగ్గిస్తోందని విమర్శించారు. కేవలం మెజార్టీ ఉందన్న అహంకారంతోనే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.ఈ బిల్లును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, కేవలం నాలుగు గంటల చర్చతోనే ముగించాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ తన సంకుచితత్వాన్ని చాటుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ పేదల బతుకుదెరువుకు ఆధారమైన పథకానికి తూట్లు పొడిచేలా ఎన్డీయే ప్రభుత్వం వ్యవహరిస్తోందని దీనిపై కాంగ్రెస్ పార్టీ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**దౌల్తాబాద్ డిసెంబర్ 19( ప్రజాస్వరం ) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని శేర్‌పల్లి పెద్దమ్మ దేవాలయ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. దౌల్తాబాద్ 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన విజయ్ అనే యువకుడు ప్రతిరోజు మాదిరిగానే మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఉదయం బిస్కెట్లు తదితర వస్తువులు విక్రయించి తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. శేర్‌పల్లి పెద్దమ్మ దేవాలయం సమీపంలో ఎదురుగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో విజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దౌల్తాబాద్ 108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన విజయ్‌ను ప్రథమ చికిత్స అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నూతన సర్పంచులకు రాజిరెడ్డి అభినందనలు

**మాసాయిపేట డిసెంబర్ 18 (ప్రజాస్వరం) :**



నర్సాపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన నూతన సర్పంచులను కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సమిష్టిగా కృషి చేస్తూ గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**గజ్వేల్, డిసెంబర్ 18 ప్రజాస్వరం :**

వర్గల్ మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 'సర్కార్ టీం' సభ్యులు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, తెల్లవారు జాము నుండే కష్టపడే కార్మికులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు టీం సభ్యులు తెలిపారు. తమ శ్రమను గుర్తించి దుప్పట్లు అందజేసినందుకు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కార్ టీం ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## 83.56 శాతం పోలింగ్ నమోదు

**వికారాబాద్, డిసెంబర్ 18(ప్రజా స్వరం):**



వికారాబాద్ జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరిగిన మూడవ విడత ఎన్నికల్లో 83.56 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించామన్నారు. మొదటి, రెండవ ,మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దని, మోడల్ కోడ్ అమలులో ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## స్వచ్ఛ విద్యాలయ పరిశీలనకు జెడ్పీహెచ్ఎస్ ఎంపిక



**దౌల్తాబాద్ డిసెంబర్ 19(ప్రజాస్వరం):**

స్వచ్ఛ విద్యాలయ పథకం-5.0 పరిశీలనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) దౌల్తాబాద్‌ను రాష్ట్ర బృందం పరిశీలించింది. జిల్లా స్థాయిలో ఈ పాఠశాల ఎంపిక కావడం అభినందనీయమని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు తెలిపారు. రాష్ట్ర పరిశీలకులు సతీష్‌కుమార్, మనోహర్‌రెడ్డి పాఠశాల మౌలిక వసతులు, పరిశుభ్రత అంశాలను స్వచ్ఛ విద్యాలయ పథకం 5.0లోని ప్రతి ప్రమాణం ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందిస్తున్న విధానాన్ని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్థానిక ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, హరికృష్ణ, సత్యనారాయణ, విజయకృష్ణ, దశరథం, మనోహర్, అంబికలతో పాటు సీఆర్‌పీ రాజు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

**రామాయంపేట.18.( ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో కొమ్మగళ్ల రాజమణి -దావీద్ ల కూతురు సంగీత వివాహం దోమకొండలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు వెంకు గారి రాజిరెడ్డి గ్రామస్తుల ద్వారా పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా క్షణంలో స్పందించే గుణం వెంకు గారి రాజిరెడ్డి కి దక్కుతుందని కొనియాడారు. ఆడబిడ్డ పెళ్లి జరిగితే పుస్తె మట్టెలు అందజేయడం, అనుకోకుండా గ్రామస్తులు మరణిస్తే దహన సంస్కారాలకు ఆర్థిక సాయం, లాంటి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు సంపాదించారని వారు తెలిపారు. రాజిరెడ్డి ఏలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడని కొని ఆడారు. వరదలు సంభవించిన సమయంలో అన్నీ కోల్పోయిన బీద వర్గాల కోసం బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారని తెలిపారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుర జగదీష్, బండారి నవీన్, కొమ్మగల్ల శ్రీకాంత్, కొమ్మగల్ల ప్రభాకర్, స్వామి, చిరంజీవి, ప్రవీణ్, రాజగౌడ్, ఎల్లమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మంతూర్ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్

**దౌల్తాబాద్ డిసెంబర్ 19( ప్రజాస్వరం) :**



అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని మంతూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్ బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. గురువారం రాయపూర్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన సామల చంద్రయ్య గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మహమ్మద్ పర్వేజ్ మాట్లాడుతూ సామల చంద్రయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బాగిరెడ్డి, ఇక్బాల్, జహంగీర్, జిల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-బెళగావి రైలుకు శంకర్‌పల్లి వద్ద తప్పిన ప్రమాదం

- శంకర్‌పల్లి సమీపంలో బోగీ కింద చెలరేగిన మంటలు
- బ్రేక్ జామ్ వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధారణ
- ప్రయాణికుల అప్రమత్తతతో తప్పిన ముప్పు
- సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు, సిబ్బంది

**శంకర్ పల్లి డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

హైదరాబాద్ నుంచి కర్ణాటకలోని బెళగావికి వెళుతున్న ప్రత్యేక రైలు ప్రమాదం నుంచి త్రుటిలో బయటపడింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు బోగీ కింద మంటలు చెలరేగడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్ నుంచి బయల్దేరిన ప్రత్యేక రైలు (నం. 07043) శంకర్‌పల్లి స్టేషన్‌లోకి ప్రవేశిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. రైలులోని మొదటి జనరల్ బోగీ కింద నుంచి ఒక్కసారిగా మంటలు, పొగలు రావడాన్ని కొందరు ప్రయాణికులు గమనించారు. వారు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించడంతో అధికారులు రైలును నిలిపివేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రాథమిక తనిఖీల్లో బ్రేక్ జామ్ కావడం వల్లే రాపిడి జరిగి నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించినట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. మంటలను పూర్తిగా ఆర్పేసి, సాంకేతిక నిపుణులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత రైలు తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగించింది. ప్రయాణికుల అప్రమత్తత, సిబ్బంది సత్వర స్పందనతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.






## ఉచిత అగ్నివీర్ శిక్షణతో యువతకు దారి చూపుతున్న గబ్బర్‌సింగ్‌కు కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందన

**వనపర్తి,డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

యూనియన్ బ్యాంక్‌లో క్లర్క్‌గా విధులు నిర్వర్తిస్తూనే వనపర్తి జిల్లాలోని యువతకు అగ్నివీర్ ఉద్యోగాల్లో ఎంపిక సాధించేలా ఉచిత శిక్షణ అందిస్తున్న మాజీ సైనికుడు గబ్బర్‌సింగ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో గబ్బర్‌సింగ్‌తో పాటు అగ్నివీర్‌కు ఎంపికైన ఎనిమిది మంది యువకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికై ఇప్పటికే ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన యువకుల కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఆర్మీలో సేవలందించి పదవీ విరమణ అనంతరం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచిలో క్లర్క్‌గా పనిచేస్తున్న గబ్బర్‌సింగ్ ప్రతిరోజూ ఉదయం ఆసక్తి ఉన్న యువతకు సైన్యంలో చేరేందుకు అవసరమైన శిక్షణను ఉచితంగా అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు ఆయన వద్ద శిక్షణ పొందిన 110 మంది యువకులు సైన్యంలో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఏడు బ్యాచ్‌లు నిర్వహించినట్లు వెల్లడించారు. యువత కోసం గబ్బర్‌సింగ్ చేస్తున్న సేవలను గుర్తించిన కలెక్టర్ తనవంతు సహకారంగా అటవీ శాఖకు చెందిన ఈకో పార్కులో ఉచిత శిక్షణ నిర్వహించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్‌డీఎం సాయి, అగ్నివీర్‌కు ఎంపికైన యువకులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ కుటుంబాన్ని కించపరిస్తే తెలంగాణ ప్రజలు సహించరు.



- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి.

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సోనియాగాంధీ కుటుంబాన్ని కించపరిస్తే తెలంగాణ ప్రజలు సహించారని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుతో అక్రమంగా నమోదు చేసిన కేసులను ఢిల్లీ హైకోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపుమేరకు గురువారం వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా ప్రారంభమైన కార్యక్రమం కొత్తకోట రోడ్డులోని బిజెపి కార్యాలయం ఎదుట ధర్నా కొనసాగింది. ధర్నా కార్యక్రమానికి వివిధ మండలాలు గ్రామాల నుంచి వందలాది మంది నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ గాంధీ కుటుంబం ఆస్తులను దానం చేసుకునే హక్కు వారికి ఉందని గాంధీ కుటుంబాన్ని అవమానిస్తే దేశ యువత తిరగబడుతుందని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీకి ప్రజలంతా అండగా నిలుస్తున్నారని తెలిపారు. శివసేనా రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక నెహ్రూ సొంత నిధులతో స్థాపించబడిన పత్రిక అని తెలిపారు. నెహ్రూ కుటుంబం వ్యక్తిగత లాభాల కోసం రాజకీయాలు చేయలేదని నేటికీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ లకు సొంత ఇల్లు కూడా లేదని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని రాజీవ్ గాంధీ ని ఉగ్రవాదులు హత్య చేశారని గుర్తు చేశారు. అటువంటి పరిస్థితుల్లోనూ దేశ భవిష్యత్తు కోసం సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పత్రిక నేషనల్ హెరాల్డ్ అని స్వాతంత్ర్య అనంతరం దానిని యంగ్ ఇండియా గా కొనసాగించారని తెలిపారు. ఎలాంటి అవకతవకలు లేకపోయినా సోనియా, రాహుల్ గాంధీ లపై కేసులు నమోదు చేసి మానసిక క్షోభకు గురిచేసిన బిజెపి విధానాలను ఆయన ఖండించారు. కార్యక్రమంలో తాజా మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి, కృష్ణ,నాయకులు బ్రహ్మం చారి, ధనలక్ష్మి,చేర్ల జనార్ధన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.





## పోతుగల్ నూతన సర్పంచ్ పామేనా నరసింహులను ఘనంగా సన్మానించిన నాగర్ కూడా డాక్టర్ కాజా పాషా

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామ నూతన సర్పంచ్ పామేనా నర్సింహులను నాగర్ గూడ, డాక్టర్ కాజా పాషా, గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ ఖాజా పాషా మాట్లాడుతూ పోతుగల్ నూతన సర్పంచ్ పామేన నర్సింలు పోతుగల్ గ్రామంలో ప్రజల్లో నిండు మనసున్న నిజాయితీపరుడుగా అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసి నాయకుడని పోతుగల్ గ్రామ ప్రజలు నూతన సర్పంచిగా పట్టం కట్టారని దీంతో సర్పంచ్ పామెన నర్సింలు పోతుగల్ దానికి అనుబంధ గ్రామాలైన చిన్నతండ పెద్ద తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తెచ్చే నాయకుడు నూతనంగా పోతుగల్ గ్రామ ప్రజలుఎన్నుకోబడ్డ నూతన సర్పంచ్ పామేనా నరసింహులు మాత్రమే అని ఆయన కొనియాడారు.

## తాళ్లపల్లి నూతన సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ ను ఘనంగా సన్మానం

- నాగర్ కూడా డాక్టర్ ఖజా పాషా


**రంగారెడ్డి ప్రతినిధి, (ప్రజాస్వరం):**



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి నూతన సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ ను, నాగర్ గూడ డాక్టర్ ఖజా పాష, తాళ్లపల్లి నూతన సర్పంచిగా పదవి చేపట్టినందుకు ఆయనను శాలువ తో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాళ్లపల్లి నూతన సర్పంచ్ కందికంటి స్వాతి, మాణిక్యం గౌడ్, ఆయన కాంగ్రెస్ పార్టీ పట్ల ఉండడంవల్ల గ్రామంలో ప్రజలందరికీ తాళ్లపల్లి గ్రామానికి సేవ చేస్తాడని నమ్మకంతో తాళ్లపల్లి కందిగంటి స్వాతి మాణిక్యం గౌడ్ ను గెలిపించారని డాక్టర్ ఖాజా పాష కొనియాడారు. అదే విధంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంలో మాణిక్యం గౌడ్ కు మంచి పేరు ఉందని దీంతో ఎన్ని నిధులైన తెచ్చి తాళ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి దశలో నడిపిస్తారని నమ్మకంతో ప్రజలు ఆయన సేవలు కోసం ఎదురుచూసినప్పటికీ తాళ్లపల్లి గ్రామ ప్రజల నమ్మకాన్ని నిరాశ పరచకుండా అభివృద్ధి కొనసాగిస్తాడని డాక్టర్ ఖాజా పాషా తాళ్లపల్లి నూతన సర్పంచ్ కందికంటి స్వాతి మానికం గౌడ్ ను అభినందించారు.

## పత్తిచేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**హైదరాబాద్ డిసెంబర్ 18 (ప్రజాస్వరం):**



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పత్తిచేనులోకి దూసుకెళ్లిన ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. కెరమెరి మండలం పరాంధోలి గ్రామం సమీపంలోని ఘాట్ రోడ్డుపై బ్రేకులు ఫెయిల్ టీజీఆర్టీసీ బస్సు పత్తి చేనులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒక మహిళా ప్రయాణికురాలికి తీవ్ర గాయాలు కాగా, మరో 29 మందికి స్వల్ప గాయాలయ్యాయి. పరంధోలి గ్రామం నుండి ఆదిలాబాద్ వెళ్తున్న బస్సు వాలుగా ఉన్న ప్రదేశంలోకి రాగానే బ్రేకులు ఫెయిలైనట్లు గమనించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును పత్తి చేనులోకి మళ్లించి పెద్ద ప్రమాదాన్ని నివారించాడు. గాయపడిన ప్రయాణికులను ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో టీజీఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## శివనామ స్మరణంతో మారు మోగిన పోతుగల్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా పోతుగల్ గ్రామంలో జరిగింది, ఆయా గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు, అయ్యప్ప దీక్షలో స్వామివారి ని ఆటపాటలతో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం భక్తులు నిర్వహించారు. శివనామస్మరణముతో స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తులు పోతుగల్ గ్రామంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం స్వామి వారి సన్నిధిలో ఆటపాటలతో, మరియు ధూప దీప నైవేద్యాలతో పోతుగల్ గ్రామంలో శివనామ స్మరణంతో దద్దరిల్లింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డబ్ల్యూ హెచ్ ఆర్ పిసిసి జాతీయ నాయకుడు, డాక్టర్ జాకీర్ షరీఫ్, హాజరైన అయ్యప్ప స్వాములను ఆయన ఆశీర్వదించారు. ఈ అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం కుమ్మరి శేఖర్ అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, భార్గవరామ్, పీరంపల్లి యాదయ్య, ఈ మా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేరుకే మున్సిపాలిటీ... రోడ్డు వెంబడి మురుగు, చెత్త.!

- గాడి తప్పిన పాలన..
- సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదనే అభిప్రాయాలు.!
- డంప్‌యార్డు అడుగడుగునా అడ్డంకులే..
- రోడ్డు, మురుగు కాలువలు లేక నరకయాతన.

**షాద్ నగర్ డిసెంబర్ 18(ప్రజాస్వరం):**

ఎక్కడ చూసినా ఏముంది గర్వకారం...ఒకవైపు మున్సిపాలిటీలో గొప్పగా అభివృద్ధి అంటున్నారు కొందరు,కానీ,ఇంకా అభివృద్ధి ఏమో గానీ సమస్యలకు అంతే లేనట్లుగా ఉందంటే అతిశయోక్తి లేదు...మున్సిపాలిటీలో సమస్యలు తిష్ఠవేశాయా అంటే అవుననే అనుకోవచ్చేమో... ఇందుకు ఉదాహరణే ఇక్కడ మురుగు, చెత్త చెదారం....పట్టణంలోని మహబూబ్ నగర్ వైపు వెళ్లే దారిలో సాయి బాలాజీ టౌన్ షిఫ్ కు ఎదురుగా ఉన్న రహదారి మొత్తం చెత్త చెదారంతో నిండి ఉండటం చూస్తే అసలు ఇది మున్సిపాలిటేనా అనే సందేహాలు కలగకమానవు ఎవరికైనా...ఎవరి ఇంట్ల వాళ్ళు బాగుండాలి కానీ రోడ్డు మాత్రం ఇలా మురుగు, మురికి, చెత్త చెదారంతో ఉండాలా?అసలు అభివృద్ధి ఎక్కడో అంటూ సామాన్య ప్రజలు, సగటు యువత ప్రశ్నిస్తున్నారు...ఇదంతా అధికారుల ఉదాసినత వల్లనా లేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల జరుగుతుందో మున్సిపాలిటీ అధికారులకే తెలియాలి.



